

# మాయ స్వర్గానికి గెలుపా, ఓటమా!

శ్రీహరి

'నీకేమన్నా మతుందిరా...? అవ్వ! నలుగురూ నవ్విపోతారు, శాంతేమిటి? పెళ్లేమిటి...?'

'అది కాదమ్మా!'

'ఏది కాదు? పట్టుమని పదహారేళ్లు నిండాయో లేదో, దాని కప్పుడే పెళ్లా!'

'మంచి సంబంధమమ్మా! మళ్లీ కావాలంటే మాత్రం దొరుకుతుందా...? ఎంతైనా కన్న తరవాత బాధ్యతంటూ ఉంటుందిగా...! దాన్నో మంచివాడి చేతుల్లో పెట్టేస్తే...'

'అయితే ఆ కాడికి నువ్వొకడివే బాధ్యతున్న వాడివీనూ, మేమంతా కానివాళ్లమూ అన్నమాట! ఏవిట్రా ప్రసాదం నీ మాటలు...?

చదివావు డాక్టరుచదువు! ఎందుకూ...? అసలు నీ వయస్సెంతని...? అహా, ఎంతని? ఇంకో ఐదేళ్లు పోతేగాని నలభై ఏళ్లు రావు, అప్పుడే నీకీ ఆలోచన్నా...?'

'ఇంకా నయం! ఈమాట నాముందంటే అన్నావు! అదే కోడలి ముందంటే...'

* * *

'ఏవిటండీ మరీ చోద్యం మీకు! ఇహ మీ రొక్కరే దాని మంచీ చెడ్డా చూసే వారూనూ, మేమంతా ఎందుకూ పనికిరాని వాళ్ళమూనూ! మీ కెంత బాధ్యతుందో మాకూ అంతా ఉంది! ఇంకా కావాలంటే అంతకన్నా ఎక్కువే ఉంది! అవ్వ! పెద్ద మనిషై మూడేళ్లు నిండలేదు! కనీసం ముచ్చటగా చీరెలు కట్టుకునే వయసన్నా రాలేదు; చదువు నాలుగోవంతైనా పూర్తవ లేదు'

'అదికాదు సీతా?'

'నో! నో! మరో ఐదారేళ్ళు దాని పెళ్లి మాట ప్రస్తావించకండి! అసలు పెళ్లివిష యంలో మీ జోక్యం అనవసరం నిజం చెప్పాలంటే. మీ రేదో, మీ హాస్పిటలేదో చూసు కుంటే, అదే చాలు!

'ఈ రాద్ధాంతం అదీవింటే మనం దాన్ని మెడపుచ్చుకుని గెంటాలను కుంటున్నాం' అనుకుంటారు! అంతకన్నా ఇంకేం అక్కర్లా, మన మొహాలు వ్రేలాడేసు కోడానికి!' అనవలసిన నాలుగూ అనేసి ఏదో పనున్నట్టు దూరంగా వెళ్లిపోయింది సీత!

నానోట మాట పెగల్లేదిక! ఏదో ఆలోచిస్తూ అలాగే కూర్చుండి పోయాను! నవ్వొచ్చింది! నవ్వాను కూడా! ఇందాక అమ్మ అన్న మాటలే దృష్టిలో మెదుల్తున్నాయి! నిజం! అమ్మ అనట్టు, ఇంకా నాలుగైదేళ్లు పోతేగాని నలభయ్యో పడిలో పడను!

నా చిన్నతనం ఇంకా నా కళ్ళముందుంది!

* * *

'అదేవిటండీ ప్రసాదాన్ని అలా

ఇంట్లోనే పెట్టి చదివిస్తున్నావు! బొత్తిగా ఇంటి పదునైతే ఎలా అబ్బుతుంది...? పిల్లలంటూ పుట్టినతరవాత మనం ప్రతిదీ మన ఇష్టమొచ్చినట్టు వాళ్ళని పెంచుదాం అంటే ఎలా కుదుర్తుంది...? కావాలంటే ప్రయివేటు పెట్టించుకో! అంతేగాని, బడికి పంపకుండా ఇంట్లోనే పెడితే...దమ్మిడీకి కొరగాదమ్మా! ఆ...!'

'ఏం ప్రతివాళ్ళూ బడిలో చదివే పైకొస్తున్నారంటావా...? చదువెక్కితేనేం, రాసుండాలిగావి! ఆ...! అయినా ఆ బళ్ళలో నేర్చుకునేదేవిటో...? అంతా కాకిమూక! ఆ మైలగుడ్డల్లో కప్పేసోవడం, ఆ సుచీ శుభ్రం లేని భోజనాలూ... అబ్బ! చెప్పలేనొదినా...! వాడి సున్నితత్వం నీకు తెలీదు! నలుగురిలో వాడికి నోటమాట పెగల్దు! కావాలంటే నువ్వే చూడు, మూడోమనిషి కనపడితే చాలు, నో మూల కెళ్ళిపోతాడు! వెర్రి నాగన్న! బయటికెళ్తే నెగ్గుకు రాలేడమ్మా!... అయినా వొదినా! జీతాల్కని ఈ బళ్ళలో మెష్ట్రుమాత్రం చెప్పి చచ్చేదేముంది! నా బొంద! లక్షణంగా ప్రయివేటు చెప్పిస్తే పోలా...? నువ్వూ మీ అబ్బాయిల్నలా...'

ముప్పై ఏళ్ళక్రితం మా అమ్మా, నీళ్ళకోసం మా యింటికొచ్చే తాయారమ్మా ఇలా మాట్లాడుకోని రోజంటూ లేదు! బడిమొహం చూడక, స్నేహితులంటే ఏవిటో తెలీక, సంతచెరువుగట్టూ, మా పొలాలూ, తోటలూ, పాలేళ్ళూ తప్ప మరేదీ తెలియని జీవితం ఒకటి, రెండు, మూడు, నాలుగు, ఐదు...పది...పదిహేను, పదిహేనేళ్ళు ముందుకు నడిచింది!

పదిహేనేళ్ళ తరవాతే...

జీవితంలో మొదటిసారిగా రైలెక్కాను. ముగ్గురు పాలేళ్ళు బందోబస్తీలో మొదటిసారిగా మావయ్య వాళ్ళింటికి రైలెక్కి వెళ్ళాను స్కూలుఫైనలు పరీక్షలు వ్రాయడానికి!

* * *

'అబ్బాయి ఫస్ట్క్లాసులో పాసయ్యాడుగా..! ఇంట్లో కూర్చునేం చేస్తాడు..! నాతోపాటు పట్నంలోనే ఉండి చదువుకుంటాడు! నువ్వుపెట్టే ఆ పప్పన్నం, ముద్దపెరుగూ మీ వొదినా పెడుతోంది! ఏవిటో నీ పిచ్చిగానీ, నువ్వుమాత్రం 'ఈ పల్లెటూళ్ళో కూర్చునేం చేస్తావ్?... ఏదో అయినకాడికి అయినవాళ్ళమంతా వో చోటుంచేనే బాగుంటుంది...! ఏవంటావు...? ఏమనడాని కేముందీ...! లే! ... లే! బయల్దేరు! ఈ పొలం పుట్టా కవులుకిచ్చి నువ్వు కూడా మాతోపాటే పట్నం వచ్చేయ్!'

మావయ్య గుక్క తిప్పుకోకుండా అన్న మాటలకి ఈ నిమిషం మరో మాటైనా మాట్లాడలేదు అమ్మ!

మూటా ముల్లె సర్దుకుని, ఇల్లంతా అద్దెకిచ్చి, పొలాలు పాలేళ్ళ కప్పచెప్పి, పాడి అమ్మేసి, అమ్మకూడా తయారైంది!

ఇద్దరిమధ్యా కూర్చుని బ్రతుకులో మూడోసారి రైలెక్కాను!

'మావయ్యకి మామీద వెర్రి అపేక్ష'... అమ్మ అనుకోని రోజంటూ లేదు!

మరి 'ప్రపంచం—మనుషులూ' అంటే ఏవిటో తెలియకపోయినా మావయ్యకెందుకీ ఆపేక్షో తెల్సుకోలేనంత మూర్ఖుడ్ని కాదు!

'ఎప్పుడూ ఆముదం త్రాగిన పోజులో, మొహం ముడుచుకుని ఏదో మూలకూర్చునే మావయ్యకూతురు సీత...మొహంలో చిరునవ్వు కనపడిందంటే ... మొహానికి నాలుగంగుళాల దళసరిన పౌడరు పూసుకోవడం మొదలెట్టిందంటే ... హుషారుగా షికార్లు కొడ్తోందంటే ... అమ్మని పట్టుకుని 'అత్తయ్యా! అత్తయ్యా!' అంటూ వాలేసుకు తిరుగుతోందంటే ... నిజంగా మావయ్యెంతటి ఇంద్రజాలికుడో గ్రహించకుండా అమ్మనుకున్నట్టు నేనూ అనుకుంటే సరిపోతుందా...?

'వాడికని రాసిపెట్టుంటే కాదంటే మాత్రం అవుతుందా...?చదవనీ చెల్లెమ్మా! మన కుటుంబాల్లో ఒక్కడైనా చదివాడనుకుందాం! ముహూర్తాలోచిస్తూ కూర్చుంటే పుణ్యకాలం దాటుతుంది! ఊఁ! కానీ! అయినా ఆ చదువూ ఇక్కడే ఉందికాబట్టి మరో ఐదేళ్ళలో ఇట్టే గడిచిపోతుంది!...తరువాత నువ్వే చూస్తావుగా ...! 'డాక్టరుగారూ! డాక్టరుగారూ!' అంటూ జనాలు మనింటి చుట్టూ ప్రదక్షిణాలు చెయ్యకపోతే ... 'ఈ గొప్పంతా ఎవర్దనుకున్నావు??? నీదే! వాడ్నికన్న నీదే.'

అమ్మ ఏనా డెదురు చెప్పిందని మావయ్యకి!!

* *

ఐదేళ్ళు గిర్రుమని తిరిగిపోయాయి!

ఈ ఐదేళ్ళలోనూ చెప్పుకోతగ్గ మార్పులే వచ్చాయి!

సెకండియర్లోనే గృహస్థుడ్ని, చదువయ్యేసరికి మూడేళ్ళ శాంతికి తండ్రినీ అయిపోయాను!

మావయ్యా, అత్తయ్యా సంవత్సరం తేడాతో దాటేశారు!

అమ్మ ఆటోమాటిగ్గా పట్నం ఇంటి యజమానురాలై పోయింది!

'సీతాభవనం' గ్రౌండ్ ఫ్లోర్ 'శాంతి క్లినిక్కై' పోయింది!

మరి పది పన్నెండేళ్ళలో...

నాకు హాస్పిటలూ, రోగులూ సర్వస్వమైతే ... నాలుగు మహిళా సమాజాలతో, చిల్డ్రన్స్ వెల్ఫేర్ సెంటర్స్తో, మీటింగులూ, సోషల్ సర్వీసులతో క్షణం తీరిక లేకపోయినా బాధ్యత వహిస్తూనే ఉంది సీత!

సీతకి తోడున్నట్టుంటుందనీ, తనకి ఒంటరితనం తప్పినట్టౌతుందనీ, తనూ సీతతోపాటే కార్లో మకాం పెట్టేసింది అమ్మ.

అమ్మ మహిళా సమాజాలకి పెద్దదిక్కు!

శాంతి పాపం ఏంచేస్తుంది...స్కూలూ, కాలేజీ ఉన్నప్పుడు వెళ్ళడం ... ! లేనప్పుడు వాళ్ళమ్మా, బామ్మలా తనూ కారెక్కడం...!

శాంతికి పదహారేళ్ళు నిండాయి!

గౌన్లూ, లంగాలూ పెట్టెలో పెట్టి తాళంవేసి, వోణీల్లోకి దిగింది!

'శాంతమ్మ బంగారుబొమ్మ' అమ్మ మాటి మాటికి అనేదాంట్లో చోద్యంలేదు!

'అమ్మాయిగారు మణిపూస!' దాసీలనే దాంట్లో అతిశయోక్తి లేదు!

'శాంతికి శాంతే సాటి' నలుగురూ అనుకునే దాంట్లో ఆశ్చర్యంలేదు!

నిజం! శాంతిని చూస్తుంటే నా కేదో గర్వం! ఆనందం! హాయి! అవును 'శాంతికి శాంతే' సాటి!

* * *

'పిల్లదు! శాంతి యం. బి. బి. యస్. చదవాల్సిందే...!'

'అదికాదు సీతా! కనీసం సెకండ్ క్లాసైనా రాలేదు! ఈ మార్కులు చూసి ఏ కాలేజీలో సీటిస్తారు చెప్పు? చక్కగా

జ్ఞాపకముంచుకొనుడు

కృష్ణవేణి ఇంకు

ఇండియాలో వ్యాపారసరళిని, శాస్త్రీయ పద్ధతిని ప్రప్రథమమున తయారుకాబడిన ఇంకు




Selling Agents.
NATIONAL PRODUCTS SYNDICATE
292 T. H. Road, MADRAS-81

కావలెను

మా సాహిత్యపోటీల కేష్ రశీదులు అమ్ముటకు ప్రతి పట్టణములోను కమీషన్ పద్ధతిన్నై ఏజంట్లు కావలెను. మాచే ప్రచురించబడు పత్రికకు విమర్శకులు కావలెను. అభిరుచి ఉన్నవారు మమ్ములను సంప్రదించండి

సుగుణా ఎంటర్ ప్రయిజెస్

(రిజిష్టర్డ్)

Opp. మునిసిపల్ కోర్టు, కాకినాడ-1

తెల్లవెంట్రుకలుండవు

నివారణ మాకు జ్ఞాపకంలేదు. కాని మా "కేష్ ఛాలెంజ్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలు నల్లగా మార్చి, అటుపైన నల్లని వెంట్రుకలేవచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి కంటిచూపువృద్ధి పరచును, లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభంలేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/—

Western India Co., (S.N.)
P.O. Katri Sarai (Gaya)

# మాయస్వార్థానికి..

బి. య్యేనో, బి. యస్సీవో చదివిద్దాం!'

'అదే కుదర్నంటున్నాను!'

'పోనీ అంతగా కావాలంటే దాన్ని పి. యూ. సీ. మరోసారి చదివిస్తే...'

'ఏం? ఎందుకు చదవాలి ? అహ! ఎందుకు చదవాలంట?'

నువ్వు పదిహేనువేలు మనవి కాదనుకుంటే ఏ కాలేజీలో సీటు రాదు చెప్పండి? అయినా అది మీకుండాలి! మీరు చదివేశారు! అదీ మీ అంతైతే, మీకు నామోషీలాగుంది! అయినా మీరేమనుకున్నా సరే ... నేనో డెసిషను కొచ్చేశాను! మొన్ననే మా మహిళా సమాజం ప్రెసిడెంటు 'ఇందుమతీరావ్' 'సీతాదేవిగారూ! నిజంగా మీ అమ్మాయి యం. బీ. బి. యస్. చదవాలీ అంటే నేను మీకు తప్పకుండా 'హెల్ప్' చేస్తాను! 'నార్త్‌లో' నాకు తెలిసిన వో కాలేజీలో పదిహేనువేలు డొనేషనుగా ఇస్తే సీట్లిస్తున్నారు! అ...! అదంతా మీకు ఇంట్రస్టుంటేనే సుమాండీ' అని అంది. మన మీద నిజంగా ఎంత ఇంట్రస్టు లేకపోతే అలా అంటుంది...? వెధవది, మీకు అవకాశం విలువ తెలియటంలా! అవతల మిసెస్ రాఘవేంద్రరావు ఈ ఛాన్సు తన్నుకుపోవా అని తెగ తొందరపడి పోతుంది!'

'అదికాదు సీతా! ఎక్కడో వందలూ వేలూ మైళ్లవతల వేలకివేలు కుమ్మరించి హాస్టల్లో ఒక్కదాన్నీ వదిలేసి ... నువ్వే ఆలోచించు సీతా! మనం ఉండగలమా?... అసలది మంచిదంటావా... ?'

'ఏమిటి మీ రంటున్నది...? అసలు మతుండే మాట్లాడుతున్నారా ? అయినా వో విషయం! మీరు తండ్రికదా అనిచెప్పాను! ఇదే మరొకరైతే చెప్పాల్సిన అవసరంకూడా ఉందేదికాదు! అది యం. బీ. బి. యస్. చదవాల్సిందే! దానికి లక్ష ఖర్చైనా, ఒక్కత్తే ఉండాల్సొచ్చినా జరగాల్సిందే...! ఇదప్పుడే జూన్నెల! ఆగస్టుకల్లా కాలేజీలు తీస్తారు, చెయ్యాల్సిన ఏర్పాట్లు ముందునించీ చేస్తేనే మాట దక్కేది!' చెప్పవలసినవి వాలుగూ చెప్పి కారెక్కి వెళ్ళిపోయింది 'సీత' అప్పరాహోటల్లో మీటింగుకి! టైము చూసుకున్నాను! తొమ్మిదిన్నర! అప్పుడే అరగంట ఆలస్యం అయిపోయింది! భారంగా క్రిందికి దిగాను; పేషంట్లు 'క్లినిక్'లో ఎదురు చూస్తుంటారని!

* * *

'గుడ్‌మార్నింగ్ డాక్టర్'

'గుడ్‌మార్నింగ్'...! మీ...రు...?'

'సుబ్బారావుగారబ్బాయిని ! హైద్రాబాద్‌లో వో ప్రయివేటు ఫర్మ్‌లో మెకానికల్ ఇంజనీరుగా ఉంటున్నాను.'

'వో! మీరా! సారీ గుర్తు పట్టలేకపోయాను! మిమ్మల్ని చాలా చిన్నప్పుడు చూశాను ! బాగా మారిపోయారు కూడా! రియల్లీ ఐయామ్ వెరీ హాపీ టు సీయూ!

విందుగా నవ్వాడతను!

'నాన్నగారి కింకా నీరసంగా ఉందిట ! మిమ్మల్నోసారి వచ్చి చూసి వెళ్ళమన్నారు!'

మాటలు వినిపించుకోవడం లేదు! అతని వంక అలా చూస్తున్నాను ఏదో ధ్యాసలో!

'డాక్టర్! వస్తారుకదూ!' అంటూ వెళ్ళిపోబోతున్న అతన్ని 'ఆ...! ఉండండి' అని పిలిచి 'మె ఐనో యువరేజ్' ఎలా అన్నానో నాకే తెలీదు!

'ట్వంటీ ఫోర్'

'గుడ్! మీ హెల్తు ఇంప్రూవ్ చేసుకోండి! యూ ఆర్ స్టిల్ ఇంది గ్రోయింగ్ స్టేజ్!'

'థాంక్యూ డాక్టర్...! వస్తాను' అతను వెళ్ళిపోయాడు. ఏదో ఆలోచిస్తూ అటు వైపే చూస్తున్నాను !

'డాక్టరుగారూ!' ఎవరిదో కంఠం!

కాసేపు ఆలోచనలు ఆపి పేషంట్సుని చూస్తూ ఉండిపోయాను! మధ్యాహ్నం పన్నెండైంది 'విజిట్సు'కి బయల్దేరే సరికి!

* * *

'... ఆడపిల్ల కన్నతండ్రిగా అడుగుతున్నా సుబ్బారావుగారూ! మా అమ్మాయికి మీ కోడలయ్యే అదృష్టం కలిగించగలరా?'

'డాక్టర్! మీరు...! మీ అమ్మాయిని మా అబ్బాయికి ఇవ్వడానికి బ్రతిమాలాలా? అది మా అదృష్టం అనుకుంటాం! తప్పకుండా! మా అబ్బాయి 'సరే' అంటే ఆ మూడు ముళ్ళూ ఈ నెలలోనే వేయించేద్దాం. సరేనా!...అన్నట్లు చెప్పడం మర్చిపోయాను డాక్టరుగారూ! అబ్బాయి రేపే హైద్రాబాద్ వెళ్ళిపోతున్నాడు. వీలుంటే అమ్మాయిని చూడ్డానికి ఈ సాయంత్రమే ఏర్పాటు చెయ్యగలరా? అఫ్‌కోర్స్ ఇదంతా

వామినల్ అనుకోండి!'

'వో యస్! తప్పకుండా సుబ్బారావు గారూ! తప్పకుండా! సాయంత్రం నాలుగింటికి మీరూ, మిసెస్ సుబ్బారావుగారూ, అబ్బాయీ వస్తే ధన్యుణ్ణి!'

'నేను రానుగానీ, నా మిసెస్‌నీ అబ్బాయినీ పంపిస్తాను!'

'చాలా థాంక్సు సుబ్బారావుగారూ!' ఆనందంతో కరచాలనం చేసి సెలవు తీసుకుని బయల్దేరాను!

* * *

'శాంతి 'పెళ్ళి' ఇప్పుడు జరగడానికి వీల్లేదు!' శాంతిపెళ్ళి టాపిక్ రెయిజ్‌చేసిన నాకు రెండుగంటల క్రితం ఘంటకొట్టి చెప్పిన అమ్మా, సీతా - - వాళ్ళ ఉద్దేశాల్లో మార్పులేదు! ఏం చెయ్యాలో తోచని స్థితిలో గదిలో కూర్చుని శూన్యంలో చూస్తున్నాను!

'శాంతి! శాంతి!'

నేనూ సీతా చవిచూసిన ఆనందానికి ప్రతిఫలం...! గారాబంగా, ముద్దుగా, లాలనగా ప్రాణానికి ప్రాణంగా మెలిగిన శాంతికి పెళ్ళిచేసి దూరంగా పంపాలంటే నాకు మాత్రం బాధకాదా? కానీ తప్పదు!

టైము మూడున్నరైంది!

ఇంకో అరగంటలో వాళ్ళొస్తారు! నాకు అసహాయుణ్ణా, అసమర్థుణ్ణా, నోర్లేనివాడా... అంటూ ఏవేవో పేర్లు పెడతారు! ఇప్పుడిళ్ళా నాకేదో పరువుపోయినట్టు గొప్ప చేసిన మనుషులకి నా నిజస్వరూపం కనపడిపోతుంది! ఏం చేస్తాము? విధి అలాంటిది!

ఆఖరిసారిగా ప్రయత్నించాను!

'సీతా! నిన్ను బతిమాలు కుంటున్నాను! మంచికో చెడ్డకో ఈ సంబంధం బాగుందని పించింది! నువ్వంగీకరించు!'

తోక త్రొక్కిన తాచులా లేచింది సీత!

'అది మీ కూతురు కావచ్చు! కానీ అది ఫిఫ్టీపర్సెంటే.'

'సీతా!' గట్టిగా అరిచాను! ఏమిటి నువ్వు మాట్లాడేది? పెళ్ళిమీద తల్లిదండ్రులకి ఎంతెంత హక్కులున్నాయో తెలుసుకోవలసిందా ఈ టైము! ఛ! 'కూతురు పెళ్ళి' అంటే ఆనందం పరవళ్ళు తొక్కాల్సిన ఈ సమయంలో మనం హక్కులు పరీక్షిస్తూ కూర్చుంటామా? నువ్వే ఆలోచించు సీతా! శాంతి మనమ్మాయి! మన రక్తం పంచుకున్న మరో స్వరూపం!'

'మీరు లక్షచెప్పండి! దాని పెళ్ళిప్పుడు జరగడానికి వీల్లేదు!' కనీసం నానోట మరోమాట వచ్చేదాకా అయినా ఆగకుండా వెళ్ళిపోయింది సీత!

'హక్కులు!' బిడ్డపై తల్లికెంత హక్కో తండ్రికెంత హక్కో చివరికి కోర్టుకెళ్ళి తెల్సుకోవలసిన రోజులు కూడా వచ్చాయి! నవ్వుకున్నాను! నాలో నేనే నవ్వుకున్నాను. సీత మాటల్లో నిజం లేకపోలేదు! నాకెంత హక్కుందో తనకే అంత హక్కుంది! మరో పదినిమిషాలు ఈ 'డిస్కషను' నడిస్తే 'నామీదకూడా హక్కు' ఉందంటుంది; నే ప్రాక్టీసు చేస్తున్న బిల్డింగూ, నేనుంటున్న ఇల్లూ, నేనెక్కే కారూ, అన్నిటిమీదా సీత ఆస్తి' సీలుంటుంది! డెఫినెట్‌గా అనుండేది; అసలు నామీద నాకే హక్కు లేదని!

* * *

'ఫరవాలేదు డాక్టరుగారూ! ఫరవాలేదు! పెళ్ళంటే కేవలం మన ఇష్టాయిష్టాలమీద సాగదు! అమ్మాయభిప్రాయం, అబ్బాయభిప్రాయం తెల్సుకోందే చెయ్యటం మంచిదికాదు! అమ్మాయిని చదువుకోనీండి! పాపం చిన్నపిల్ల! చదువు పూర్తిచేసుకోనీండి'— 'క్షమించండి సుబ్బారావుగారూ! అమ్మాయి అంతర్యం తెల్సుకోకుండా మీకు శ్రమ కలిగించాము! అమ్మాయి యం. బి. బి. ఎస్. చదువుతానని పట్టు పడుతోంది! పెళ్ళయితే చదువువల్ల గృహిణిగా పూర్తి న్యాయం చెయ్యడానికి అవకాశం ఉండదని చదువైన తరువాతే వివాహం చేసుకుంటానని అంటోంది?' పెళ్ళిచూపులకి బయల్దేరబోతున్న సుబ్బారావుగారింటికెళ్ళి జీవితంలో మొదటిసారిగా అంత అబద్ధం ఆడాను!

మరింకేం చెయ్యను?

'నా తల్లి కాదంది! నా పెళ్ళాం వసేమిరా కాదంది! నా కూతురితో నేనసలు మాట్లాడలేదు! నే నొక్కణ్ణే ఏ డెసిషనుకీ రాలేను' అని అననా? ఏమన్నా...?'

శాంతి యం. బి. బి. యస్. సీటు గురించి ప్రయత్నాలు చెయ్యక తప్పేదికాదు!

నెలరోజులు గడిచిపోయినా ఏ దారీ తెన్నూ కనపడలేదు!

* * *

గంటసేపునించీ ఏమిటలా 'డూ! డూ!'



సంక్రాతగచి ఆంధ్రహైస్కూలు అవతరణోత్సవసందర్భంగా 'కథాంబిక' నాటిక ప్రదర్శించిన పాఠశాల బాలికల బృందం.

జనమన్నలా బుర్ర వ్రాసేవారా? అర్థమైందా? అవి ఏర్పాట్లు!

'పెళ్ళి దివ్యంగా జరగాలి! 'ఫలానా వాళ్ళింట్లో పెళ్ళి ఎలా జరిగిందంటే' జనం చెప్పుకునేంత రికార్డ్ బ్రేక్ ఫంక్షన్ అవ్వాలి! మీరు యం. బీ. బి. యస్. సీటు కోసం ప్రయత్నించేసిన 'స్పీడు'లో ఏర్పాట్లు చెయ్యడానికి పెళ్ళి వచ్చే సంవత్సరం కాదు!...వచ్చే సోమవారమే! మరెలా చూసుకుంటారో...!' సీత మాటలు వింటుంటే మతి పోయిన మాట ఖాయం!

'అసలు సీతేనా మాట్లాడుతోందీ' అనే డౌటు కూడా వచ్చింది!

'ఏమైనా మేరేజస్ ఆర్ మేడిన్ హెవన్!'

* * *

సీతా భవనం దేదీప్యమానంగా వెలిగి పోతోంది!

పెళ్ళిపందిరి రంగు రంగు లైట్లతో మల్లెపందిరిలా ఉంది! గెస్టులకి కొదవ లేదు!

జడ్జీలు, ఇంజనీర్లు, డాక్టర్లు, ఆఫీసర్లు, ప్రొఫెసర్లు, క్లబ్ మెంబర్లు, హాస్పిటలు జవానులు, పెళ్ళికొడుకు ఫ్రెండ్సు ... చెప్పలేను. భలే నిండైన గ్యాదరింగు! సగంమందిని పైగా నేనే 'రిసీవ్' చేసుకున్నాను!

'ఐదువందల కుర్చీల్లో ఖాళీ లేకుండా జనం!

కల్యాణ మండపం చుట్టూ వేసిన పరదాలన్నీ నిండిపోయాయి!

మంగళ వాయిద్యాలూ, కోకా కోలాలూ, గోల్డ్‌స్పాట్లూ, ఎలక్ట్రానిక్ ఫ్లాష్‌లూ, పురోహితుడి కేకలూ, ఆడవాళ్ళ గాజుల చప్పుళ్ళూ, అరుపులూ—కేకలూ ... భలే కోలాహలం!

స్టెప్‌బై స్టెప్ పెళ్ళి తతంగం ముగిసిపోతోంది!

సీతకి క్షణం తీరికలేదు! అన్నీ స్వయంగా చూసుకుంటోంది!

ఎక్కడివాళ్ళు అక్కడ సర్దుకుంటున్నారు కూడా!

చివరిఘట్టం...అప్పగింతలు!

కాలం మారిన ఈ కాలం పెళ్ళి తతంగమంతా మార్నింగ్‌షో సినిమాలా గడిచిపోకేం చేస్తుంది!

# మాయసార్థానికి...

'వాయించండోయ్! వాయించండి!'

'పోయిరా మాతల్లి ... పోయిరావమ్మా!' సన్నాయి మేళంలో ఏకమైన ఆపాట ఎవడ్నైనా కదిల్చివేస్తుంది! పిల్లల్ని కని, పెంచి ఒకనాటితో ఇలా సంబంధం తెంపుకుని బైటికి పంపించే టైములో కళ్ళనీళ్ళ తిరగడం ఆశ్చర్యంకాదు! పద్దెనిమి దేళ్ళక్రితం నాపెళ్ళిలో ఏడ్చాను! మళ్ళీ ఇప్పుడు!

ఎంత అపుకుందామన్నా ఆగలేదు! 'పోయిరా మాతల్లి...పోయిరావమ్మ!' ఆపాట హృదయాన్నలా కదల్చివేసింది!

సన్నాయి ఆగిపోయింది! పెళ్ళిసర్వం ముగిసిపోయింది!

'వెయ్యి అబద్దాలాడినా వో పెళ్ళి చెయ్యమన్నారు!'

అవి బూజువైపోయింది?

పదివేల కట్నంతో ఉన్న ఒకే ఒక్కకూతురు పెళ్ళి దివ్యంగా, ఘనంగా జరిగిపోయింది! భారం తీరిపోయింది!

శాంతి కళ్ళల్లో నీళ్ళు లీలగా చూశాను!

సీత మొగపెళ్ళివాళ్ళ కెళ్ళాల్సిన సామాన్ల తాలూకు లావాదేవీలు స్వయంగా చూసుకుంటూ చాలా బిజీగా ఉంది!

అమ్మ, భోజనాలూ, కాఫీలూ వగైరా ఏర్పాట్లతో క్షణం తీరిక లేకుండా ఉంది! జనం పల్చబడిపోయారు!

---

ఎంతో కష్టపడి ఎన్నికల్లో [illegible]
ఇంక ఎంతో కష్టపడి [illegible]
సంపాదించాలి!



నెమ్మదిగా లేచాను!

శాంతి నా వైపే చూస్తోంది!

ఆ కళ్ళ అందం వర్ణించలేనుగాని అందులో విషయాన్ని గ్రహించలేనివాణ్ణి కాదు! తిరిగి చెప్పాను కళ్ళతోటే! నెమ్మదిగా లేచి వచ్చింది!

కాళ్ళకి పసుపూ, పారాణి ... మొహాన పెద్ద బొట్టూ... తన్మయుడ్నైపోయాను! కళ్ళు మరోసారి వర్షించాయి!

'కాసేపు రెస్ట్ తీసుకోవమ్మా!... రిలాక్స్ ఫర్ సమ్ టైమ్!' నవ్వింది శాంతి! ఆ నవ్వు అర్థం...?

'నీకంటే, అమ్మకంటే, బామ్మకంటే అలిసిపోయానా నాన్నా?' అని. ఏమనటానికి నోటమాట రాక మరోసారి నవ్వాను! శాంతి లోపలికెళ్ళిపోయింది!

అటువైపే చూస్తూ ఉండిపోయాను!

'అన్నయ్యగారూ!'

ఉలిక్కిపడి ప్రక్కకి తిరిగాను!

ఇందుమతి!

'చాలా థాంక్సు అన్నయ్యగారూ! నేర్పుగా దగ్గరుండి జరిపించారు! మీరూ సీతా చేసిన ఈ సహాయం మా జన్మలో మర్చిపోలేం' ఇందుమతి కృతజ్ఞతలు చెప్తుంది! ఆమె భర్త గిరిధర్‌రావు కూడా ఇంచుమించు అలాగే అన్నాడు!

'నేన్చేసిందేముందండీ! అంతా దేవుడి దయ!'

'అబ్బే అంత తేలిగ్గా అనేయకండన్నయ్యగారూ! మీ ఇంట్లో మీ అమ్మాయిపెళ్ళిలా, ఒక్కమాట కూడా రాకుండా దగ్గరుండి జరిపించటం అంటే మీదెంతటి నేర్పో నిడిగా చెప్పాలా అన్నయ్యగారూ! మేము నిజంగా మీ ఉభయులకీ ఎంతో ఋణపడున్నాం!' ఇందుమతి చెప్పుకుపోతోంది!

నవ్వుతూ వింటున్నాను!

'బాగుంది వరస! ఇక్కడా ఉన్నారు మీ ముగ్గురూ...! ఎక్కడికెళ్ళిపోయారా అని తెగ బెంగపడిపోయాను! లేవండి! త్వరగా లెమలాలి! ఊఁ! మొగపెళ్ళివాళ్ళు తొందర పడిపోతున్నారు! త్వరగా ... అవతల నాకు చాలా పన్లున్నాయి!' అంటూ సీత వత్తిడి చెయ్యటంతో అంతటితో ఆ సంభాషణ ఆపి భోజనానికి వెళ్ళక తప్పిందికాదు!

* * *

'మీ రెంతటి నేర్పో విడిగా చెప్పాలా అన్నయ్యగారూ!' ఇందాక ఇందుమతి అన్న మాటలే దృష్టిలో మెదుల్తున్నాయి! నవ్వొచ్చింది నాకు!

ఎంతైనా ఆమాట అనగలిగిందంటే ఇందుమతెంతటి నేర్పరికాకుండా ఉంటుంది?

కొంపలో కుక్క కన్నా హీనంగా చూసినా బయట 'మా వారూ', 'శ్రీవారూ' అని చెప్పుకునే సీత తనే స్వయంగా మాట్లాడి కుదిర్చిన సంబంధం నేను 'కుదిర్చానని' చెప్పుకుందని తెలిసి కూడా నన్నూ, పెళ్లి ఖర్చులకి ఇచ్చిన పదిహేనువేలకీ సీతనీ విడివిడిగా, ఉమ్మడిగా "సమయానికి కాదుకున్నారు! మీ మేలు మర్చిపోలేము' అంటూ పొగడ్తలతో ముంచిం దంటే ఇందుమతి మామూలు మనిషా? అబలా?

* * *


"ఈమాత్రం నేర్పచాలదా? ఈమాత్రం బ్రతుకు తెరువుంటే కానిదేముంది? సంబంధం కుదిరింది! డబ్బు దొరికింది! పెళ్లి జరిగిపోయింది!'

'నీలాంటి వాళ్లుండాలేగాని ఇందుమతి లాంటి వాళ్లకెంతమంది ఆడపిల్లలుంటే నేం...అంతా స్వార్థం! స్వార్థం తోటే గెలుపూ...! నేర్చుకో! ఆమెను చూసైనా నేర్చుకో" అని సీతతో నేనంటే...

'నాది! ఆ స్వార్థం నాది! 'రెండేళ్లలో మీఅమ్మాయిమిస్ఇండియా!ఇన్‌ట్యూయియర్స్ యువర్‌డాటర్ వుడ్‌బి మిస్ ఇండియా! ముందు మనక్లబ్బు కాంపిటీషన్లలో 'మిస్ క్లబ్‌గా' సెలెక్టుచేసి, మనక్లబ్బు ద్వారానే బొంబాయి పంపి అది జరిగేట్టు చూసే బాధ్యత నాది! బ్రైట్‌ఫ్యూచరున్న అమ్మాయికి నిజమే! మీరన్నట్టు పెళ్లిచేసి అన్యాయం చెయ్యడం మంచిదికాదు! రెండేళ్లలో డెఫెనెట్‌గా మీ అమ్మాయి మిస్ఇండియా! దానికి తిరుగులేదు! మీకెందుకా బెంగ? నా కొదిలేయండి!' ఈనాలుగు మాటలూ పదిహేనువేలిచ్చి కొనుకున్న సీతా మైడియర్ 'వైఫ్ కమ్ హజ్బెండ్ 'స్వార్థమంతా నాది' అంటుంది!

ఇందుమతి గారబ్బాయి సుబ్బారావు గారబ్బాయి! ●

# అభ్యాగతుడు — ధర్మపథం



బులుసు వెంకటరమణయ్య

అతిధి, అభ్యాగతులు ఇంటికి వస్తే వారిని గౌరవించాలనీ, అన్నపానాదు లిచ్చి ఆదరించాలనీ అందరూ అంగీక రిస్తారు. తాము ఎదురు చూస్తూ వుండగా వచ్చినవ్యక్తి అతిథి అనీ, అనుకోకుండా వచ్చిన అతడు అభ్యాగతుడనీ 'అభ్యాగతః స్వయం విష్ణుః' అని అతడు విష్ణుస్వరూపుడనీ కొంత భేదం చూపిస్తారు కొందరు, 'సర్వ దేవమయోఽతిథిః' అని—అతిథికూడా దేవ స్వరూపుడే అనికూడా వుంది.

పేర్లలో భేదం వుందేగాని వీరి లక్ష ణంలో భేదం కానరాదు. గౌరవించడంలో ఎక్కువ తక్కువలు పాటించకూడదు.

అభ్యాగతుడు బాలుడైనా, వృద్ధుడైనా, యువకుడైనా సరే! వయస్సును బట్టి ఎక్కువ తక్కువలను ఎంచకూడదు. ఇంటికివచ్చిన అభ్యాగతుడు గృహయజమాను డికి గురువు వంటివాడు! గురువును గౌర వించినట్లే అతన్ని గౌరవించవలసిందే! ఈ సంగతినే—

'బాలో వా యది వా వృద్ధో

యువా వా గృహమాగతః

తస్యపూజా విధాతవ్యా

సర్వస్యాభ్యాగతో గురుః'

అనే శ్లోకం తెలియజేస్తూ ఉన్నది.

ఈ విధంగానే వయస్సుతో నిమిత్తం లేనట్లే జాతితో కూడా నిమిత్తం లేదు. తక్కువ కులానికి చెందినవాడయినా, ఉత్తమ కులజాని యింటికి వచ్చినట్లయితే—ఆ ఉత్తమ కులజుడు ఆ అతిథిని తగిన విధంగా గౌరవించవలసి ఉన్నది. ఆ అతిథి సమస్త దేవతా స్వరూపుడని భావించవలసి ఉన్నది.

'ఉత్తమ స్యాపి వర్ణస్య

నీచోఽపి గృహ మాగతః

పూజనీయో యథా యోగ్యం

సర్వదేవ మయోఽతిథిః'

అనే శ్లోకాన్నిబట్టి ఈ విషయం తెలు స్తుంది.

అభ్యాగతుడు ఇంటిమనిషిగా భోజనం చేసే సమయానికే ఏ గృహానికయినా వస్తాడు. ఆ సమయంలో అతనికి ఆహారం పెట్టకుండా పంపివేస్తే, అభ్యాగతుడు హతాశుడై వెళ్లిపోవలసి వస్తుంది. దాని వల్ల గృహ యజమానికి పాపం చుట్టు కుంటుంది. అంతేకాదు, ఆ ఆగంతుకవ్యక్తి పాపాన్ని గృహ యజమానికి అంటగట్టి అతని పుణ్యాన్ని తీసుకొని పోతాడు.

ఈ విషయాన్ని తెలిపే పెద్దల వాక్యాన్ని గమనించండి—

'అతిథిర్యస్య భగ్నాశో

గృహాత్ప్రతి నివర్తతే,

స తస్మై దుష్కృతం దత్వా

పుణ్య మాదాయ గచ్ఛతి'

అందువల్ల మనం అభ్యాగతుణ్ణి గౌర వించవలసి ఉన్నది. ●